ఇబ్రహీంపట్నంలో పెరిగిన ఓటర్లు

- తాజా జాబితా ప్రకారం ఓటర్ల సంఖ్య 3,10,686
- అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోనే అత్యధికంగా 1,55,856 ఓటర్లు
- ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల మండలాల ఓటర్లను కలిపితే 1,54,830 మంది ఓటర్లు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం అసెంబ్లీ సెగ్మెంట్‌లో గడిచిన తొమ్మిదేండ్లలో 87,778 మంది ఓటర్లు పెరిగారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకర్గంలో 2,30,388 ఓటర్లుంటే, 2018 నాటికి 2,57,771కి పెరిగింది. తాజాగా ఈ నెల 4న ప్రకటించిన జాబితా ప్రకారం 3,10,686 ఓటర్లుకు చేరింది. అందులో థర్డ్‌జెండర్ ఓటర్లు 29 మంది ఉన్నారు. 2018 నాటికి కొత్త ఓటర్లు 27,383 పెరిగితే 2023 నాటికి 60,395 మంది కొత్త ఓటర్లు పెరిగారు. గడిచిన తొమ్మిదేండ్లలో 87,778 మంది ఓటర్ల సంఖ్య పెరిగింది. అటు పట్టణ, ఇటు గ్రామీణ నేపథ్యం కలగలిపి ఈ నియోజకవర్గం ఉంటుంది.

పురుష ఓటర్లు అధికం..

2018 ఓటర్ జాబితాలో మహిళల కంటే 6,420 పురుషులు అధికంగా ఉంటే 2023 జాబితాలో కొద్దిగా తగ్గిన 4,823 మంది పురుష ఓటర్లే అధికంగా నిలిచారు.

గెలుపుపై అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఓటర్ల ప్రభావం...

అభ్యర్థి గెలుపులో అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఓటర్లు కీలకం కానున్నారు. ఈ మండలం ఓటర్లు ఎటు వైపు ఎక్కువగా మొగ్గ చూపితే ఆదిశగా అభ్యర్థి గెలుపు ప్రభావితం అవుతుందని పరిశీలకులు అంటున్నారు. ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల మండలాల్లోని ఓటర్లందరినీ కలిపితే 1,54,830 మంది ఓటర్లు కాగా అదే ఒక్క అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో అత్యధికంగా 1,55,856 ఓటర్లు ఉండటం గమనార్హం. మూడు మండలాల కంటే 1026 ఓటర్లు అధికంగా ఈ అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ఉన్నారు. మంచాల మండలంలో తక్కువ సంఖ్యలో 38,561 మంది ఓటర్లున్నారు.

ఓటరు నమోదుకు ఇంకా అవకాశం...

అక్టోబర్ 31 వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉండటంతో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.



ఇబ్రహీంపట్నం అసెంబ్లీ సెగ్మెంట్ మ్యాప్

నియోజకవర్గంలోని మండలాల వారీగా ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు...

మండలాలు	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ఇబ్రహీంపట్నం	76	34,972	34853	4	69,829
యాచారం	59	23,586	22,854	0	46,440
మంచాల	45	19,787	18,773	1	38,561
అబ్దుల్లాపూర్‌మెట్	139	79,395	76,437	24	1,55,856
మొత్తం	319	1,57,740	1,52,917	29	3,10,686

నిధుల్లేవు.. బిల్లుల్లేవు..!

- సాదాసీదాగా మండల సమావేశం
- ఇబ్బందుల్లో సర్పంచ్‌లు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



మాట్లాడుతున్న ఎంపీపీ అనిత

ఆమనగల్లు: గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు నెలలు గడుస్తున్నా బిల్లులు చెల్లించడం లేదని పలువురు సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో చేసిన పనులకు నిధులు విడుదల కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తంచేశారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాల్లో శుక్రవారం ఎంపీపీ అనిత విజయ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, సరితపంతునాయక్, నిట్టె మంగమ్మలు సమావేశం నుంచి వెళ్లిపోయారు. అనంతరం వివిధ అంశాలపై సమీక్ష ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో సమావేశం ఎలాంటి తీర్మానాలు చేయకుండా కేవలం అరగంటలో ముగించారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను చేపట్టామని వాటికి సంబంధించి నెలలు గడుస్తున్నా తమకు మాత్రం బిల్లులు ఇవ్వడం లేదని సర్పంచులు తిప్పిరెడ్డి నర్సింహారెడ్డి, పబ్బతి శ్రీనయ్య, లక్ష్మణ్‌లు చెబుతున్నారు. గ్రామాలకు నిధులు విడుదలకాకపోవడంతో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడానికి అవకాశం లేక ప్రజల నుంచి మాటలు పడాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే బిల్లులు మంజూరు చేయాలని సర్పంచ్‌లు కోరారు. గ్రామాలలో ఈజీఎస్ పనులు సరిగా జరగడం లేదని, ఈజీఎస్ ఏపీఓ మాధవరెడ్డి గ్రామాల్లో పర్యటించడం లేదని సర్పంచ్ పబ్బతి శ్రీనయ్య ఆరోపించారు. మంగళపల్లి నుంచి చెన్నారం రోడ్డులో కాలువపై బ్రిడ్జి మంజూరైనట్టు పత్రికలలో వచ్చిన విషయం గురించి ప్రస్తావన వచ్చింది. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు ఎన్ని మంజూరయ్యాయో చెప్పాలని సర్పంచ్ నర్సింహారెడ్డి కోరారు. మండల అభివృద్ధికి అందరు సహకరించాలని అనిత కోరారు. సమావేశంలో ఎంపీడీఓ ఫారూక్‌హుస్సేన్, తహసీల్దార్ లలిత, అధికారులు సీతారాం, శంకర్‌నాయక్, తిరుపతి రెడ్డి, అరుణకుమారి, డాక్టర్ పరిక్షిత్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌కు సన్మానం



వెంకటేశ్‌ను సన్మానిస్తున్న నరేశ్, గ్రామస్తులు

తలకొండపల్లి: జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌ను, మెదక్‌పల్లి ఉప సర్పంచ్ నరేశ్ ఘనంగా సన్మానించారు. జెడ్పీటీసీ వెంకటేశ్ ఇటీవల మిషన్ భగీరథ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమితులై పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం వెంకటేశ్‌ను ఉప సర్పంచ్ నరేశ్‌తో పాటు, ఆ గ్రామస్థులు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్‌గౌడ్, ఆంజనేయులు, మహేశ్, రజనీ కాంత్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే ధ్యేయం

ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్



సమావేశంలో మాట్లాడుతున్న కృపేశ్

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి.కృపేశ్ పేర్కొన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలంలో పోలవంపల్లి, నాగన్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కృపేశ్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూడిద రాం రెడ్డిలు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించి పార్టీకి ఓట్లు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గరాములు, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, చెరుకూరి రవీందర్, దానయ్యగౌడ్, సురేష్, దన్‌రాజ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ




నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామానికి చెందిన పూర్యనాయక్ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సాలార్‌పూర్ గ్రామానికి చేరుకుని పూర్యనాయక్ పార్థివ దేహంపై పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, సర్పంచ్ కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

అబ్దుల్లాపూర్‌మెట్: బాటసింగారం రైతు సేవా సహకార సంఘం సభ్యురాలు చెరుకు జయమ్మ జూలై 7వ తేదీన మృతి చెందడంతో సహకార సంఘం తరపున మృతుల కుటుంబానికి రూ.25వేల సాయం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో మృతురాలి కుమారుడు చెరుకు విజయ్‌కుమార్‌గౌడ్‌కు సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా విఠల్‌రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం పరిధిలోని ప్రతీ రైతు కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, అబ్దుల్లాపూర్ సర్పంచ్ చెరుకు కిరణ్‌కుమార్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు బొడిగె జగదీష్‌గౌడ్, మేనేజర్ ఐలేష్‌యాదవ్, కోటా వెంకట్‌రెడ్డి, చంద్రగాని గోవర్ధన్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

కల్వకుర్తి బీఆర్ఎస్ ఇన్‌చార్జిగా శ్రీనివాస్‌రెడ్డి



శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్లు: కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఇప్పటికే కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను ప్రకటించారు.

నేడు ఎమ్మెల్సీ కసిరెడ్డి పర్యటన

కడ్తాల్: మండల పరిధిలోని గానుగుమార్లతండా, కానుగుబావితండా, పోచమ్మగడ్డ తండాలలో శనివారం ఉదయం 7 గంటలకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్‌లు పర్యటించనున్నట్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలపై, గడప గడపకు ప్రచారంలో ఆయన పాల్గొంటారని పేర్కొన్నారు.

ఉన్నతస్థాయికి ఎదగాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ



బదిలీపై వెళ్లిన లెక్చరర్‌లను సత్కరిస్తున్న సిబ్బంది

ఆమనగల్లు: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం బదిలీ అయిన లెక్చరర్లు శ్రీనివాస్, శ్రీదేవి, వెంకటలక్ష్మిలను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. జూనియర్ కళాశాలకు బదిలీపై వచ్చిన లెక్చరర్లు నాగమణి, పర్వతాలు, విష్ణు, లక్ష్మన్న, రవిలకు విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్ఐ బాల్‌రాం విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

యాభై ఏళ్ల పాలనలో ప్రజలకేం చేశారు?

కాంగ్రెస్‌పై ఎమ్మెల్యే మంచిరెడ్డి ఫైర్

ఇబ్రహీంపట్నం రూరల్: యాభై సంవత్సరాల పాటు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో.. పెద్దంబర్‌పేట్ మున్సిపాలిటీ మర్పల్లికి చెందిన 22 మంది గౌడ కుటుంబాలు, దండుమైలారం గ్రామానికి చెందిన 30 వడ్డెర కుటుంబాలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కులవృత్తులు, చేతి వృత్తులను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడుగు, బలహీన వర్గాల బిడ్డలకు 101 గురుకుల విద్యాలయాలు పెట్టి విద్యారంగంలో ప్రోత్సహించిందన్నారు. కులవృత్తులకు ఆర్థిక చేయూతనిచ్చి వారు ఎదిగేవిధంగా అండగా నిలబడిందని చెప్పారు. ఉచితంగా చేపపిల్లలు పంపిణీ చేపట్టి రూ.36 కోట్ల విలువైన మత్స్య సంపదను ముదిరాజులు, గంగపుత్రుల కుటుంబాలకు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు అణగదొక్కిన వారు ఇప్పుడు ఓట్ల కోసం ప్రేమ ఒలకబోస్తున్నారని మండిపడ్డారు. ముద్దం శంకరయ్య, పిట్టల యాదయ్య, కృష్ణగౌడ్, పత్యానారయణగౌడ్, బుచ్చయ్యగౌడ్ తదితరులు పార్టీలో చేరినవారిలో ఉన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, దండుమైలారం సర్పంచ్ మల్లీశ్వరీ, వెంకటేశ్వర్‌రెడ్డి, దామోదర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి
- కల్వకుర్తిని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే విఫలం
- సర్పంచ్ వరలక్ష్మిరాజేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక



జంగారెడ్డిపల్లిలో గడప గడపకు కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

తలకొండపల్లి: కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకటాపూర్, వెంకటాపూర్‌తండా, జంగారెడ్డిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దోకూరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పదవులు ముఖ్యం కాదని, పదవులు ఉంటాయి, పోతాయని, మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే తనకు ముఖ్యమని పేర్కొన్నారు. గడప గడపకు కాంగ్రెస్‌లో భాగంగా కసిరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలు చల్లుతూ స్వాగతం పలికారు.

ఎన్నం వరలక్ష్మిరాజేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక..

జంగారెడ్డిపల్లి సర్పంచ్ ఎన్నం వరలక్ష్మిరాజేందర్ రెడ్డి కసిరెడ్డి సమక్షంలో 100 మంది నాయకులతో పార్టీలో చేరారు. కసిరెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన జంగారెడ్డిపల్లి బహిరంగ సమావేశంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందన్నారు. కల్వకుర్తి ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోయిన బాధితులకు ఎమ్మెల్యే పరిహారం ఇప్పించలేకపోయాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు హన్మనాయక్, టీపీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసురెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, యూత్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, సోషల్ మీడియా అసెంబ్లీ ఇంచార్జ్ అజీం, ఎంపీపీ కమ్లి మోత్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో కమిటీల ఏర్పాటు

యాదవ మహాసభ నేత కృష్ణ యాదవ్

తుక్కుగూడ: మహేశ్వరం నియోజకవర్గంలోని మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ల్లో అఖిల భారత యాదవ మహాసభకు సంబంధించిన కమిటీలను త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మేకల కృష్ణ యాదవ్ తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో తమ సంఘానికి కందుకూరు మండలంలో మాత్రమే కమిటీ ఉందన్నారు. కొంతమంది నాయకులు తాము సంఘానికి అధ్యక్షులు, కార్యదర్శులు అని ప్రచారం చేసుకోవడం జరుగుతుందన్నారు. పదవులు లేకుండా ప్రచారం చేసుకోవడం సిగుచేటున్నారు. యాదవులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. ఆసంఘం నాయకులు పాల్గొన్నారు.

సబితారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

గూడూరులో బీఆర్ఎస్ నేతల సమావేశం

కందుకూరు: మహేశ్వరం నియోజకవర్గంలో సబితమ్మ గెలుపునకు అందరం కలిసికట్టుగా కృషిచేద్దామని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని గూడూరు, కొత్తూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు స్థానికంగా మంత్రి సబితారెడ్డి చేసిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రజల్లోకి వెళ్లాలన్నారు. 48 రోజుల పాటు కష్టపడి బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు ఉన్న అభిమానాన్ని ఓట్లుగా మలచుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలత, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పాండు, ఎంపీటీసీ రాములు, సీనియర్ నాయకులు దశరథ, ఆనంద్, బాబయ్య, పారిజాతం, బలరామ్, కృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీశైలం, భీమేష్, సదానంద్‌గౌడ్, శ్రీకాంత్, మహ్మద్ ఆలీ, హనుమతుయాదవ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారం తప్పనిసరి

- ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి
- పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ
- వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే ఏర్పాటు
- సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నజర్
- ఎన్నికల పర్యవేక్షణకు 12 ప్రత్యేక టీమ్‌లు

సాక్షి INTERVIEW



కె అనంతరెడ్డి (రిటర్నింగ్ అధికారి)

ఇబ్రహీంపట్నం: ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా, పకడ్బందీగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నామని ఇందుకు రాజకీయ పక్షాలు, ప్రజల సహకారం తప్పనిసరని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. అనంతరెడ్డి సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

సాక్షి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ఏవిధంగా కొనసాగుతుంది?

జవాబు: ప్రజాస్వామ్యబద్ధంగా తమ ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకునేవిధంగా పకడ్బందీ వ్యూహంతో ముందుకెళ్తున్నాం. తాజా ఓటరు జాబితా ప్రకారం 3,10,686 మంది ఓటర్లు ఉండగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు 319 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ నెల 31 వరకు ఓటర్ నమోదుకు అవకాశం ఉంది.

సాక్షి: పోలింగ్‌కు ఎంత మంది సిబ్బందిని నియమిస్తున్నారు?

జవాబు: ఒక్కో పోలింగ్ కేంద్రానికి నలుగురు సిబ్బంది చొప్పున 319 పీఎస్‌లకుగాను 1,276 మంది సిబ్బందిని నియమిస్తున్నాం. 20 శాతం సిబ్బంది రిజర్వ్‌లో ఉంటారు.

సాక్షి: ఎన్నికల నియమావళిని ఎలా పర్యవేక్షిస్తారు?

జవాబు: నియోజకవర్గంలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు ఎన్నికల నియమావళిని పర్యవేక్షించడమే గాక ఆరు స్టాటిటిక్స్ సర్వైలెన్స్ టీంలు(ఎస్ఎస్‌టీ), ఆరు ఫ్లెయింగ్‌స్క్వాడ్‌లు (ఎఫ్ఎస్‌టీ) ప్రత్యేకంగా పనిచేస్తున్నాయి. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించకుండా ఎప్పటికప్పుడు వారు నిఘా వేస్తున్నారు.

సాక్షి: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన అనంతరం తీసుకున్న చర్యలు ఏమైనా ఉన్నాయా?

జవాబు: ఇప్పటి వరకు సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్నా రూ.42,89,000లు పట్టుకొని ట్రెజరీలో డిపాజిట్ చేశాం. ఒక వాయిలెన్స్ కేసు నమోదు చేశాం.

సాక్షి: ఎన్నికల సామగ్రి పంపిణీ, బ్యాలెట్ బాక్స్‌ల స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ ఎక్కడ?

జవాబు: మంగల్‌పల్లి, పోచారం గ్రామాల మధ్య నున్న సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ, బ్యాలెట్ బాక్స్‌ల స్ట్రాంగ్‌రూం, ఓట్ల కౌంటింగ్ నిర్వహిస్తాం.

సాక్షి: సమస్యాత్మక గ్రామాలను, పోలింగ్ కేంద్రాలను గుర్తించారా?

జవాబు: తొమ్మిది సమస్యాత్మక గ్రామాలతోపాటు క్రిటికల్‌గా ఉన్న 72 పోలింగ్ కేంద్రాలను గుర్తించాం. అక్కడ ప్రత్యేక రక్షణా చర్యలు చేపడుతున్నాం.

సాక్షి: పోలింగ్ కేంద్రాల వద్ద సరైన మౌలిక సదుపాయాలున్నాయా?

జవాబు: ఎన్నికల సిబ్బందికి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల వద్ద మంచినీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం.

సాక్షి: దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం ఉందా?

జవాబు: పోలింగ్ కేంద్రానికి రాలేని దివ్యాంగులు, వయోవృద్ధులు ముందుగా సమాచారం ఇస్తే వారి ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కల్పిస్తాం.

సాక్షి: ప్రజాప్రతినిధులుండే ప్రభుత్వ భవనాలు ఖాళీ చేయించారా?

జవాబు: ఇబ్రహీంపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు ఎన్నికల నియమావళి ప్రకారం అన్ని భవనాలను ఖాళీ చేయించాం. అదే విధంగా ఆయా పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాల్ రైటింగ్, కటౌట్లను తొలగించేశాం.

సాక్షి: ఎన్నికల వేళ ప్రజలకు ఎలాంటి సూచనలు చేస్తారు?

జవాబు: ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఎవరైన నగదు, మద్యం, బహుమతుల పేరుతో ప్రలోభాలకు గురిచేసినా, భయాందోళనలకు గురిచేసినా తమకు సమాచారమివ్వాలి. ఫిర్యాదులు, సలహాలు, సూచనల కోసం ప్రత్యేక ఫోన్ సదుపాయాన్ని రెండు మూడు రోజుల్లో కల్పిస్తాం. ఏమైన సమాచారం ఇవ్వదలచిన వారు 9849904206 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.



కడ్తాల్: బటర్‌ఫ్లై స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

బడుల్లో బతుకమ్మ..

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు శుక్రవారం నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడి ఆడారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: ఫార్చూన్ బటర్‌ఫ్లై సీనియర్ సెకండరీ స్కూల్‌లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. సీఎండీ శేషగిరిరావు, కో పాపాండర్ రమేశ్ విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్‌నాంపల్లి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

ఇబ్రహీంపట్నంలో పెరిగిన ఓటర్లు

- తాజా జాబితా ప్రకారం ఓటర్ల సంఖ్య 3,10,686
- అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోనే అత్యధికంగా 1,55,856 ఓటర్లు
- ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల మండలాల ఓటర్లను కలిపితే 1,54,830 మంది ఓటర్లు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం అసెంబ్లీ సెగ్మెంట్‌లో గడిచిన తొమ్మిదేండ్లలో 87,778 మంది ఓటర్లు పెరిగారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో 2,30,388 ఓటర్లుంటే, 2018 నాటికి 2,57,771కి పెరిగింది. తాజాగా ఈ నెల 4న ప్రకటించిన జాబితా ప్రకారం 3,10,686 ఓటర్లుకు చేరింది. అందులో థర్డ్‌జెండర్ ఓటర్లు 29 మంది ఉన్నారు. 2018 నాటికి కొత్త ఓటర్లు 27,383 పెరిగితే 2023 నాటికి 60,395 మంది కొత్త ఓటర్లు పెరిగారు. గడిచిన తొమ్మిదేండ్లలో 87,778 మంది ఓటర్ల సంఖ్య పెరిగింది. అటు పట్టణ, ఇటు గ్రామీణ నేపథ్యం కలగలిపి ఈ నియోజకవర్గం ఉంటుంది.

పురుష ఓటర్లు అధికం..

2018 ఓటర్ జాబితాలో మహిళల కంటే 6,420 పురుషులు అధికంగా ఉంటే 2023 జాబితాలో కొద్దిగా తగ్గిన 4,823 మంది పురుష ఓటర్లే అధికంగా నిలిచారు.

గెలుపుపై అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఓటర్ల ప్రభావం...

అభ్యర్థి గెలుపులో అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఓటర్లు కీలకం కానున్నారు. ఈ మండలం ఓటర్లు ఎటు వైపు ఎక్కువగా మొగ్గు చూపితే ఆదిశగా అభ్యర్థి గెలుపు ప్రభావితం అవుతుందని పరిశీలకులు అంటున్నారు. ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల మండలాల్లోని ఓటర్లందరినీ కలిపితే 1,54,830 మంది ఓటర్లు కాగా అదే ఒక్క అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో అత్యధికంగా 1,55,856 ఓటర్లు ఉండటం గమనార్హం. మూడు మండలాల కంటే 1026 ఓటర్లు అధికంగా ఈ అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ఉన్నారు. మంచాల మండలంలో తక్కువ సంఖ్యలో 38,561 మంది ఓటర్లున్నారు.

ఓటరు నమోదుకు ఇంకా అవకాశం...

అక్టోబర్ 31 వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉండటంతో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.



ఇబ్రహీంపట్నం అసెంబ్లీ సెగ్మెంట్ మ్యాప్

నియోజకవర్గంలోని మండలాల వారీగా ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు...

మండలాలు	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ఇబ్రహీంపట్నం	76	34,972	34853	4	69,829
యాచారం	59	23,586	22,854	0	46,440
మంచాల	45	19,787	18,773	1	38,561
అబ్దుల్లాపూర్‌మెట్	139	79,395	76,437	24	1,55,856
మొత్తం	319	1,57,740	1,52,917	29	3,10,686

నిధుల్లేవు.. బిల్లుల్లేవు..!

- సాదాసీదాగా మండల సమావేశం
- ఇబ్బందుల్లో సర్పంచ్‌లు
- పట్టించుకోని ఉన్నతాధికారులు



మాట్లాడుతున్న ఎంపీపీ అనిత

ఆమనగల్లు: గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు నెలలు గడుస్తున్నా బిల్లులు చెల్లించడం లేదని పలువురు సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో చేసిన పనులకు నిధులు విడుదల కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తంచేశారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాల్లో శుక్రవారం ఎంపీపీ అనిత విజయ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, సరితపంతునాయక్, నిట్టె మంగమ్మలు సమావేశం నుంచి వెళ్లిపోయారు. అనంతరం వివిధ అంశాలపై సమీక్ష ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో సమావేశం ఎలాంటి తీర్మాణాలు చేయకుండా కేవలం అరగంటలో ముగించారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను చేపట్టామని వాటికి సంబంధించి నెలలు గడుస్తున్నా తమకు మాత్రం బిల్లులు ఇవ్వడం లేదని సర్పంచులు తిప్పిరెడ్డి నర్సింహారెడ్డి, పబ్బతి శ్రీనయ్య, లక్ష్మణ్‌లు చెబుతున్నారు. గ్రామాలకు నిధులు విడుదలకాకపోవడంతో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడానికి అవకాశం లేక ప్రజల నుంచి మాటలు పడాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే బిల్లులు మంజూరు చేయాలని సర్పంచ్‌లు కోరారు. గ్రామాలలో ఈజీఎస్ పనులు సరిగా జరగడం లేదని, ఈజీఎస్ ఏపీఓ మాధవరెడ్డి గ్రామాల్లో పర్యటించడం లేదని సర్పంచ్ పబ్బతి శ్రీనయ్య ఆరోపించారు. మంగళపల్లి నుంచి చెన్నారం రోడ్డులో కాలువపై బ్రిడ్జి మంజూరైనట్టు పత్రికలలో వచ్చిన విషయం గురించి ప్రస్తావన వచ్చింది. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు ఎన్ని మంజూరయ్యాయో చెప్పాలని సర్పంచ్ నర్సింహారెడ్డి కోరారు. మండల అభివృద్ధికి అందరు సహకరించాలని అనిత కోరారు. సమావేశంలో ఎంపీడీఓ ఫారూక్‌హుస్సేన్, తహసీల్దార్ లలిత, అధికారులు సీతారాం, శంకర్‌నాయక్, తిరుపతి రెడ్డి, అరుణకుమారి, డాక్టర్ పరీక్షిత్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతస్థాయికి ఎదగాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ



బదిలీపై వెళ్లిన లెక్చరర్‌లను సత్కరిస్తున్న సిబ్బంది

ఆమనగల్లు: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం బదిలీ అయిన లెక్చరర్లు శ్రీనివాస్, శ్రీదేవి, వెంకటలక్ష్మిలను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. జూనియర్ కళాశాలకు బదిలీపై వచ్చిన లెక్చరర్లు నాగమణి, పర్వతాలు, విష్ణు, లక్ష్మన్న, రవిలకు విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్ఐ బాల్‌రాం విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

యాభై ఏళ్ల పాలనలో ప్రజలకేం చేశారు?

కాంగ్రెస్‌పై ఎమ్మెల్యే మంచిరెడ్డి ఫైర్

ఇబ్రహీంపట్నం రూరల్: యాభై సంవత్సరాల పాటు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో.. పెద్దంబర్‌పేట్ మున్సిపాలిటీ మర్పల్లికి చెందిన 22 మంది గౌడ కుటుంబాలు, దండుమైలారం గ్రామానికి చెందిన 30 వడ్డెర కుటుంబాలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కులవృత్తులు, చేతి వృత్తులను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడుగు, బలహీన వర్గాల బిడ్డలకు 101 గురుకుల విద్యాలయాలు పెట్టి విద్యారంగంలో ప్రోత్సహించిందన్నారు. కులవృత్తులకు ఆర్థిక చేయూతనిచ్చి వారు ఎదిగేవిధంగా అండగా నిలబడిందని చెప్పారు. ఉచితంగా చేపపిల్లలు పంపిణీ చేపట్టి రూ.36 కోట్ల విలువైన మత్స్య సంపదను ముదిరాజులు, గంగపుత్రుల కుటుంబాలకు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు అణగదొక్కిన వారు ఇప్పుడు ఓట్ల కోసం ప్రేమ ఒలకబోస్తున్నారని మండిపడ్డారు. ముద్దం శంకరయ్య, పిట్టల యాదయ్య, కృష్ణగౌడ్, పత్యానారయణగౌడ్, బుచ్చయ్యగౌడ్ తదితరులు పార్టీలో చేరినవారిలో ఉన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, దండుమైలారం సర్పంచ్ మల్లీశ్వరీ, వెంకటేశ్వర్‌రెడ్డి, దామోదర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి
- కల్వకుర్తిని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే విఫలం
- సర్పంచ్ వరలక్ష్మిరాజేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక



జంగారెడ్డిపల్లిలో గడప గడపకు కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

తలకొండపల్లి: కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకటాపూర్, వెంకటాపూర్‌తండా, జంగారెడ్డిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పదవులు ముఖ్యం కాదని, పదవులు ఉంటాయి, పోతాయని, మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే తనకు ముఖ్యమని పేర్కొన్నారు. గడప గడపకు కాంగ్రెస్‌లో భాగంగా కసిరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలు చల్లుతూ స్వాగతం పలికారు.

ఎన్నం వరలక్ష్మిరాజేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక..

జంగారెడ్డిపల్లి సర్పంచ్ ఎన్నం వరలక్ష్మిరాజేందర్ రెడ్డి కసిరెడ్డి సమక్షంలో 100 మంది నాయకులతో పార్టీలో చేరారు. కసిరెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన జంగారెడ్డిపల్లి బహిరంగ సమావేశంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందన్నారు. కల్వకుర్తి ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోయిన బాధితులకు ఎమ్మెల్యే పరిహారం ఇప్పించలేకపోయాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు హన్మనాయక్, టీపీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసురెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, యూత్ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, సోషల్ మీడియా అసెంబ్లీ ఇంచార్జ్ అజీం, ఎంపీపీ కమ్లి మోత్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో కమిటీల ఏర్పాటు

యాదవ మహాసభ నేత కృష్ణ యాదవ్

తుక్కుగూడ: మహేశ్వరం నియోజకవర్గంలోని మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ల్లో అఖిల భారత యాదవ మహాసభకు సంబంధించిన కమిటీలను త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మేకల కృష్ణ యాదవ్ తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో తమ సంఘానికి కందుకూరు మండలంలో మాత్రమే కమిటీ ఉందన్నారు. కొంతమంది నాయకులు తాము సంఘానికి అధ్యక్షులు, కార్యదర్శులు అని ప్రచారం చేసుకోవడం జరుగుతుందన్నారు. పదవులు లేకుండా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటున్నారు. యాదవులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. ఆసంఘం నాయకులు పాల్గొన్నారు.

సబితారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

గూడూరులో బీఆర్ఎస్ నేతల సమావేశం

కందుకూరు: మహేశ్వరం నియోజకవర్గంలో సబితమ్మ గెలుపునకు అందరం కలిసికట్టుగా కృషిచేద్దామని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని గూడూరు, కొత్తూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు స్థానికంగా మంత్రి సబితారెడ్డి చేసిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రజల్లోకి వెళ్లాలన్నారు. 48 రోజుల పాటు కష్టపడి బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు ఉన్న అభిమానాన్ని ఓట్లుగా మలచుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలత, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పాండు, ఎంపీటీసీ రాములు, సీనియర్ నాయకులు దశరథ, ఆనంద్, బాబయ్య, పారిజాతం, బలరామ్, కృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీశైలం, భీమేష్, సదానంద్‌గౌడ్, శ్రీకాంత్, మహ్మద్ ఆలీ, హనుమతుయాదవ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారం తప్పనిసరి

- ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి
- పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ
- వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే ఏర్పాటు
- సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నజర్
- ఎన్నికల పర్యవేక్షణకు 12 ప్రత్యేక టీమ్‌లు

SAKSHI INTERVIEW



కె అనంతరెడ్డి (రిటర్నింగ్ అధికారి)

ఇబ్రహీంపట్నం: ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా, పకడ్బందీగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నామని ఇందుకు రాజకీయ పక్షాలు, ప్రజల సహకారం తప్పనిసరని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. అనంతరెడ్డి సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

సాక్షి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ఏవిధంగా కొనసాగుతుంది?

జవాబు: ప్రజాస్వామ్యబద్ధంగా తమ ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకునేవిధంగా పకడ్బందీ వ్యూహంతో ముందుకెళ్తున్నాం. తాజా ఓటరు జాబితా ప్రకారం 3,10,686 మంది ఓటర్లు ఉండగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు 319 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ నెల 31 వరకు ఓటర్ నమోదుకు అవకాశం ఉంది.

సాక్షి: పోలింగ్‌కు ఎంత మంది సిబ్బందిని నియమిస్తున్నారు?

జవాబు: ఒక్కో పోలింగ్ కేంద్రానికి నలుగురు సిబ్బంది చొప్పున 319 పీఎస్‌లకుగాను 1,276 మంది సిబ్బందిని నియమిస్తున్నాం. 20 శాతం సిబ్బంది రిజర్వ్‌లో ఉంటారు.

సాక్షి: ఎన్నికల నియమావళిని ఎలా పర్యవేక్షిస్తారు?

జవాబు: నియోజకవర్గంలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు ఎన్నికల నియమావళిని పర్యవేక్షించడమే గాక ఆరు స్టాటిటిక్స్ సర్వైలెన్స్ టీంలు(ఎస్ఎస్‌టీ), ఆరు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు (ఎఫ్ఎస్‌టీ) ప్రత్యేకంగా పనిచేస్తున్నాయి. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించకుండా ఎప్పటికప్పుడు వారు నిఘా వేస్తున్నారు.

సాక్షి: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన అనంతరం తీసుకున్న చర్యలు ఏమైనా ఉన్నాయా?

జవాబు: ఇప్పటి వరకు సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్నా రూ.42,89,000లు పట్టుకొని ట్రెజరీలో డిపాజిట్ చేశాం. ఒక వాయిలెన్స్ కేసు నమోదు చేశాం.

సాక్షి: ఎన్నికల సామగ్రి పంపిణీ, బ్యాలెట్ బాక్స్‌ల స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ ఎక్కడ?

జవాబు: మంగల్‌పల్లి, పోచారం గ్రామాల మధ్య నున్న సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ, బ్యాలెట్ బాక్స్‌ల స్ట్రాంగ్‌రూం, ఓట్ల కౌంటింగ్ నిర్వహిస్తాం.

సాక్షి: సమస్యాత్మక గ్రామాలను, పోలింగ్ కేంద్రాలను గుర్తించారా?

జవాబు: తొమ్మిది సమస్యాత్మక గ్రామాలతోపాటు క్రిటికల్‌గా ఉన్న 72 పోలింగ్ కేంద్రాలను గుర్తించాం. అక్కడ ప్రత్యేక రక్షణా చర్యలు చేపడుతున్నాం.

సాక్షి: పోలింగ్ కేంద్రాల వద్ద సరైన మౌలిక సదుపాయాలున్నాయా?

జవాబు: ఎన్నికల సిబ్బందికి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల వద్ద మంచినీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం.

సాక్షి: దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం ఉందా?

జవాబు: పోలింగ్ కేంద్రానికి రాలేని దివ్యాంగులు, వయోవృద్ధులు ముందుగా సమాచారం ఇస్తే వారి ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కల్పిస్తాం.

సాక్షి: ప్రజాప్రతినిధులుండే ప్రభుత్వ భవనాలు ఖాళీ చేయించారా?

జవాబు: ఇబ్రహీంపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు ఎన్నికల నియమావళి ప్రకారం అన్ని భవనాలను ఖాళీ చేయించాం. అదే విధంగా ఆయా పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాల్ రైటింగ్, కటౌట్లను తొలగించేశాం.

సాక్షి: ఎన్నికల వేళ ప్రజలకు ఎలాంటి సూచనలు చేస్తారు?

జవాబు: ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఎవరైన నగదు, మద్యం, బహుమతుల పేరుతో ప్రలోభాలకు గురిచేసినా, భయాందోళనలకు గురిచేసినా తమకు సమాచారమివ్వాలి. ఫిర్యాదులు, సలహాలు, సూచనల కోసం ప్రత్యేక ఫోన్ సదుపాయాన్ని రెండు మూడు రోజుల్లో కల్పిస్తాం. ఏమైన సమాచారం ఇవ్వదలచిన వారు 9849904206 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.



కద్తాల్: బటర్‌ఫ్లై స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

బడుల్లో బతుకమ్మ..

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు శుక్రవారం నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడి ఆడారు.

కద్తాల్‌లో..

కద్తాల్: ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై సీనియర్ సెకండరీ స్కూల్‌లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. సీఎండీ శేషగిరిరావు, కో ఫౌండర్ రమేశ్ విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్‌నాంపల్లి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

క్లుప్తంగా

జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌కు సన్మానం



వెంకటేశ్‌ను సన్మానిస్తున్న నరేశ్, గ్రామస్తులు

తలకొండపల్లి: జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌ను, మెదక్‌పల్లి ఉప సర్పంచ్ నరేశ్ ఘనంగా సన్మానించారు. జెడ్పీటీసీ వెంకటేశ్ ఇటీవల మిషన్ భగీరథ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమితులై పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం వెంకటేశ్‌ను ఉప సర్పంచ్ నరేశ్‌తో పాటు, ఆ గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్‌గౌడ్, ఆంజనేయులు, మహేశ్, రజనీకాంత్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే ధ్యేయం

ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్



సమావేశంలో మాట్లాడుతున్న కృపేశ్

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి.కృపేశ్ పేర్కొన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలంలో పోలన్కంపల్లి, నాగన్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కృపేశ్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూడిద రాంరెడ్డిలు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించి పార్టీకి ఓట్లు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గరాములు, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, చెరుకూరి రవీందర్, దానయ్యగౌడ్, సురేష్, దన్‌రాజ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామానికి చెందిన పూర్యానాయక్ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సాలార్‌పూర్ గ్రామానికి చేరుకుని పూర్యానాయక్ పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, సర్పంచ్ కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

అబ్దుల్లాపూర్‌మెట్: బాటసింగారం రైతు సేవా సహకార సంఘం సభ్యురాలు చెరుకు జయమ్మ జూలై 7వ తేదీన మృతి చెందడంతో సహకార సంఘం తరపున మృతుల కుటుంబానికి రూ.25వేల సాయం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో మృతురాలి కుమారుడు చెరుకు విజయ్‌కుమార్‌గౌడ్‌కు సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా విఠల్‌రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం పరిధిలోని ప్రతీ రైతు కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, అబ్దుల్లాపూర్ సర్పంచ్ చెరుకు కిరణ్‌కుమార్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు బొడిగె జగదీష్‌గౌడ్, మేనేజర్ ఐలేష్‌యాదవ్, కోటా వెంకట్‌రెడ్డి, చంద్రగాని గోవర్ధన్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

కల్వకుర్తి బీఆర్ఎస్ ఇన్‌చార్జిగా శ్రీనివాస్‌రెడ్డి



శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్లు: కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఇప్పటికే కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను ప్రకటించారు.

నేడు ఎమ్మెల్సీ కసిరెడ్డి పర్యటన

కడ్తాల్: మండల పరిధిలోని గానుగుమార్లతండా, కానుగుబావితండా, పోచమ్మగడ్డ తండాలలో శనివారం ఉదయం 7 గంటలకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్‌లు పర్యటించనున్నట్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలపై, గడప గడపకు ప్రచారంలో ఆయన పాల్గొంటారని పేర్కొన్నారు.